రిజర్వేషన్ల ఎత్తివేతకు బీజేపీ యత్నం: మధుయాష్కీ

మన్సూరాబాద్: రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లను శాశ్వతంగా ఎత్తివేసి సామాజిక అస్థిరతను సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఎల్‌బీనగర్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమిడి రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి డా. బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వరకు శుక్రవారం రాత్రి కాగడాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మధుయాష్కీతో పాటు రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి యూత్‌కాంగ్రెస్ నేతలు జక్కిడి శివచరణ్‌రెడ్డి, మెరుగు రమేష్‌రెడ్డి,



నిరసన ప్రదర్శనలో పాల్గొన్న మధుయాష్కీ తదితరులు

గణేష్‌రెడ్డి, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కార్తీక్, శ్రీనివాస్, శివకుమార్, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తూ పాలించిన బీఆర్‌ఎస్...

లింగోజిగూడ: బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రంలో పాలన సాగించిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి లింగోజిగూడ డివిజన్ కృష్ణానగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో మధుయాష్కీ మాట్లాడుతూ, కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మత రాజకీయాలతో కేంద్రంలో అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీకి ప్రతి ఒక్కరూ బుద్ధి చెప్పాలని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ముఖ్యనాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మలబార్'లో మైన్ డైమండ్ ఆభరణాల ప్రదర్శన



చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో శనివారం మైన్ డైమండ్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది. మహిళా వినియోగదారుల చేతుల మీదుగా ప్రదర్శనను ప్రారంభించినట్లు షోరూం హెడ్ రదీష్ తెలిపారు. ఈనెల 12 వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందని, నిత్యం ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాలు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం


ఆర్‌కేపురంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు

దిల్‌సుఖ్‌నగర్: చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్‌కేపురం డివిజన్‌లోని వివిధ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోను, దేశంలోను సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలపై అవగాహన ఉందని, అతడిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్ రెడ్డి సోదరీమణి రాజ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీదేవి, అనూష, గోపీనాథ్, రాహుల్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాయికుమార్ సెక్రటరీ శ్యామ్ సుందర్, మురళీ, మహేందర్, స్వరూప, శ్రీశైలం, డాలీ, మణికంఠ, రామా, జావేద్, శ్రీకాంత్, సంతోషి, కిట్టు, అనిల్, శ్వేత పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఎల్‌బీనగర్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండవ రోజు శనివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో కొనసాగింది. ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం నుంచే క్యూలో నిల్చున్నారు. అయితే, ఓటింగ్ కాస్త ఆలస్యంగా ప్రారంభం కావడంతో పలువురు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులు, పోలీసులు, ఇతర ఉద్యోగులు ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. అలాగే, ఓటు ఫ్రమ్ హోమ్ ప్రక్రియ కూడా శుక్రవారం ప్రారంభమైంది. ఇంటి వద్దే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.

పదిలో సత్తా చాటిన శ్రీసరస్వతీ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

చంపాపేట: పదో తరగతి ఫలితాల్లో కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లెక్కల కృష్ణారెడ్డి తెలిపారు. ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను శనివారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగాకృష్ణారెడ్డి మాటాలడుతూ...బోధనా నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్లే గత ఐదేళ్లుగా నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 35 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కాగా, అందులో 19 మంది 9 నుంచి 9.8 జీపీఏతో పాస్ కాగా, మిగతా 16 మంది 8 నుంచి 9 జీపీఏతో మెరిట్ మార్కులు సాధించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ లలితారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, అవీనా, అనిత తదితరులు పాల్గొన్నారు.

అమ్మను ఆశీర్వదించండి


ప్రచారం చేస్తున్న సునీతారెడ్డి కుమార్తె మనీషా, ప్రభాకర్‌రెడ్డి

మన్సూరాబాద్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కుమార్తె మనీషా కోరారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆమె శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే, బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్, హరిహరపురం, శాతవాహననగర్, సత్యసాగర్‌కాలనీ, విజయపురి ఫేజ్-1 కాలనీలోలో శనివారం సునీతా రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

స్విమ్మింగ్‌పూల్స్‌ను అందుబాటులోకి తెస్తాం

వనస్థలిపురం: వనస్థలిపురం ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న రెండు స్విమ్మింగ్‌పూల్స్‌ను రెండు రోజుల్లో అందుబాటులోకి తెస్తామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఆయన వనస్థలిపురంలో పోలీస్‌స్టేషన్ సమీపంలోని పార్కు, ప్రొఫెసర్ జయశంకర్ పార్కుల్లో వాకర్స్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానికులు వనస్థలిపురం ఫేజ్-4,, సచివాలయనగర్‌లోని స్విమ్మింగ్‌పూల్స్ నీరు లేక వృథాగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డికి ఫోన్ చేసి స్విమ్మింగ్‌పూల్స్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, నర్సింహారెడ్డి, లత, శ్రీనివాస్, పద్మ, రామ్మోహన్, అజయ్, ప్రదీప్, అభినవ్‌సాగర్, సాంబశివరావు, చంద్రశేఖర్, పరమేశ్వర్, నవీద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతు పలకండి: సుధీర్‌రెడ్డి



మన్సూరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతు పలుకాలనీ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. చింతలకుంటలోని ప్రలవిగార్డెన్స్‌లో శనివారం ఎల్‌బీనగర్ క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దేవానంద్, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కేపీఎస్ జాకబ్, ప్రధాన కార్యదర్శి బీవీ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోలోమోన్ రాజు, రాజేష్, సురేష్, జ్యోతిరాజు, ఏలియా, సైమన్, వెరోనికా, రమణి, దీపిక, యువజన నాయకుడు రెడ్డి నవీన్ పాల్గొన్నారు.

రాగిడిని గెలిపించండి..

బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి నాయకులు సిద్దగోని జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో ...

చైతన్యపురి: బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆపార్టీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురిలో శనివారం ప్రచారం నిర్వహించారు. నాయులు పవన్, కృష్ణ, శ్రీకాంత్, అర్చన, కవిత, రాజేశ్వరి, శారద, జ్యోతి పాల్గొన్నారు.

మోదీ సర్కార్‌ను సాగనంపాలి: కేఎల్‌ఆర్


సమావేశంలో మాట్లాడుతున్న కేఎల్‌ఆర్

దిల్‌సుఖ్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్‌ఆర్), జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కోరారు. శనివారం రామకృష్ణాపురంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత అధ్యక్షతన నిర్వహించిన బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జీల సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి నిజాముద్దీన్, నేరెళ్ల శారద, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే తెలంగాణ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మళ్లీ బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని, కాబట్టి మోదీ సర్కార్‌ను సాగనంపాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ నేత, యాదవ్ రెడ్డి, పాము యాదగిరి, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లయ్య, జ్ఞానేశ్వర్ యాదవ్, రాజు నాయక్, అక్బర్, కల్యాణ్, డక్కర్ నాయక్, షఫీ, పటేల్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బనగిరి నాగరాజు ఆధ్వర్యంలో వివిధ జిల్లాకు చెందిన పలువురు నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వారికి ముఖ్యమంత్రి సూచించారు. కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల్‌చారి పాల్గొన్నారు.

సేవాతత్పరుడు వైష్ణవీ ప్రసాద్‌ను గెలిపించాలి


మల్కాజిగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి వైష్ణవీప్రసాద్‌కు మద్దతు తెలుపుతున్న శివపార్వతి మాతాజీ

– శివపార్వతి మాతాజీ

నాగోలు: బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) కోరారు. శనివారం బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ శిష్యురాలు శివపార్వతి మాతాజీ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్ శివపార్వతి మాతాజీ ఆశీస్సులు తీసుకున్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించే సేవాతత్పరుడు వైష్ణవీ ప్రసాద్‌కు అందరూ మద్దతు ఇచ్చి గెలిపించాలని శివపార్వతి మాతాజీ కోరారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గం, ఎల్‌బీనగర్ నియోజకవర్గం, మేడ్చల్ ప్రాంతాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా తాను ఈ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమం, పేదల కోసం, ప్రగతి కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, లక్ష్మణ్ రావు, సుబ్రహ్మణం ఇతర పిరమిడ్ పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మళ్లీ మళ్లీ గెలుస్తాం

–బీజేపీ అభ్యర్థి మాధవీలత



సైదాబాద్: హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లోనే కాదు.. మళ్లీ.. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీనే గెలుస్తుందని ఆ పార్టీ అభ్యర్థి మాధవీలత ధీమా వ్యక్తం చేశారు. యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్‌లోని వినయ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా సమ్మేళనంలో ఆమె ప్రసంగించారు. దేశంలో అన్నివర్గాల అభ్యున్నతి కోసం గత పదేళ్లలో ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఓబీసీల సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రకటించి అమలు చేసిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తన సుదీర్ఘ పాలనలో పథకాల పేరుతో ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. పాతబస్తీవాసులు ఈసారి మార్పు కోరుకుంటున్నారని, తనను ఎంపీగా గెలిపిస్తారని ఆమె అన్నారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరేంద్రబాబు, సీనియర్ నాయకుడు సహదేవ్ యాదవ్, కార్పొరేటర్లు శ్వేతామధుకర్‌రెడ్డి, అరుణారవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మహిళా నేతలు

మన్సూరాబాద్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్‌జిల్లా మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి మన్నెం అరుణ, కార్యదర్శి నిషారెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్యదర్శి రజితారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షురాలు స్వర్ణారెడ్డి, రాజమణి, ఉషాలతో పాటు పలువురు మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. మల్కాజిగిరి అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి సమక్షంలో శనివారం వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వృత్తుల్లో న్యాయవాద వృత్తి గొప్పది

దిల్‌సుఖ్‌నగర్: సమజంలో అన్ని వృత్తులలో న్యాయవాద వృత్తి చాలా గొప్పదని, రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర న్యాయ శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయమూర్తి ఆర్. తిరుపతి అన్నారు. శనివారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని చిత్రలేవుట్ కాలనీలోని మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో న్యాయ శాస్త్ర విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల సెక్రటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, అధ్యాపకులు శ్రీలక్ష్మి, స్వాతి, మూర్తి, కుసుమ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్: కొప్పుల



మన్సూరాబాద్: ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదిగిందని, మరోసారి మోదీ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ పరిధిలోని సీఎస్‌ఆర్ కాలనీ, గ్రీన్‌సిటీకాలనీ, చండేశ్వరీకాలనీ, గాయత్రినగర్‌కాలనీ, వీరన్నగుట్ట సర్కిల్, స్వాతి రెసిడెన్సీ, బొమ్మలగుడి మెయిన్‌రోడ్డు వరకు శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు నాంపల్లి రామేశ్వర్, హరీష్‌రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.